

ఇంటింటా ప్రచారంలో భాగంగా వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి



నేతాజీనగర్‌లో కిరాణా దుకాణం మహిళను ఓటు అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

# అభివృద్ధికి అండగా నిలవాలి

## ఒకటో వార్డులో ఇంటింటా ప్రచారం చేసిన బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

- **బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో సామాన్యులకు మేలు**
- **దళితుల ఆర్థికాభివృద్ధికే 'దళిత బంధు'**
- **ప్రగతిని ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలి**

కంటోన్మెంట్/మారేడ్‌పల్లి, నవంబర్ 5: 'అభివృద్ధికి అండగా నిలవాలి.. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతోనే సామాన్యులకు మేలు జరుగుతుందని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత అన్నారు. గత ప్రభుత్వాలు దళిత, మైనార్టీ, బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకున్నాయని, కానీ తెలంగాణ ప్రభుత్వం దళితులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో దళితబంధు, బీసీల అభ్యున్నతికి బీసీ బంధు,మైనార్టీ బంధు పథకాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ మేరకు ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా న్యూ బోయిన్‌పల్లిలోని కడక్‌పురా, నేతాజీనగర్‌లలో బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డితో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేసిన ఘనత దివంగత ఎమ్మెల్యే సాయన్నదేనని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న తనకు సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. మహిళలు పెద్ద ఎత్తున లాస్యనందితకి స్వాగతం పలికి తామంతా బీఆర్ఎస్‌కే మద్దతుగా ఉంటామని ప్రకటించారు. సామాన్యులకు మేలు జరిగే విధంగా సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని చెప్పారు. ప్రచారంలో మార్కెట్ డైరెక్టర్ రామక్రిష్ణ, సీనియర్ నాయకులు నర్సింహ, హసీన్ ఖాన్, పద్మ, ప్రభు గుప్తా, బద్రుద్దీన్, మధు, ఇక్బాల్, ఆరిఫ్, ముక్తార్, రిజ్వాన్, సమీర్, సతీశ్, అశ్వక్, శంషాద్, శ్రవణ్, కిశోర్, అనిల్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ యాదవ్, సతీష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నేతాజీనగర్‌లో ఓట్లు అభ్యర్థిస్తూ పాదయాత్ర నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

### బీఆర్ఎస్ అభ్యర్థికి రజక సంఘం సంపూర్ణ మద్దతు

కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు బోయిన్‌పల్లి రజక సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో బోయిన్‌పల్లి ధోబీఘాట్‌లో రజక సంఘం ప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేసుకుని బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిని ఆహ్వానించారు. ఆహ్వానం మేరకు రజక సంఘం సమావేశానికి ఇరువురు హాజరయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.



ప్రచారంలో భాగంగా కడక్‌పురాలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను మహిళకు వివరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



నేతాజీనగర్‌లో ఓ ఆటో నడుపుతూ జయకేతనం చూపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత తదితరులు



కడక్‌పురాలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు బొట్టు పెడుతున్న మహిళ



జయానగర్ చౌరస్తాలో కార్యకర్తలకు టీ ఇస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



నేతాజీనగర్‌లో ముస్లిం పెద్దాయనకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత



రెండో వార్డు ఇందిరమ్మనగర్‌లోని ఓ చర్చిలో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్



బొల్లారంలోని ఆదర్శనగర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథం తదితరులు



మోండా డివిజన్ అంబేద్కర్‌నగర్ బస్తీలో ఇంటింటాఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకులు



జేపీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఆలయ చైర్మన్ సి. సంతోష్ యాదవ్



బోయిన్‌పల్లిలోని ధోబీఘాట్ వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందితకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్న రజక సంఘం ప్రతినిధులు




ఈ నెల 1 నుంచి 3 వరకు గోవాలో జరిగిన 37వ నేషనల్ గేమ్స్‌మినీ గోల్ఫ్ చాంపియన్ షిప్ పోటీల్లో తెలంగాణకు చెందిన క్రీడాకారులు రెండు మెడల్స్ సాధించారు. శుక్రవారం జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్స్‌లో మహేశ్ సింగ్, చిన్న ముదిరాజ్‌లు మెడల్స్ గెలుచుకున్నారు. అలాగే విమెన్స్ మిక్స్‌డ్ డబుల్స్‌లో మానస, వర్షలు కూడా మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా సీడీఎం మల్లారెడ్డి, తెలంగాణ మినీ గోల్ఫ్ ప్రెసిండెంట్ కట్టా శ్రీను, కార్యదర్శిగా శరద్ సింగ్ ఠాకూర్‌లు క్రీడాకారులను అభినందించారు.–మారేడ్‌పల్లి